క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

చాపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబూబ్ బీ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ లక్షుమయ్య అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

సీఎం జగన్‌పై దాడి హేయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రమణమ్మ, బంగారుశీనయ్య

బద్వేలు అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించి ప్రజాభిమానాన్ని చూరగొన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ప్రతిపక్షాలు కుట్రపూరితంగా దాడి చేయించాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా 2024 ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరని దీమా వ్యక్తం చేశారు.

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని బీసీ బాలికల హాస్టల్‌కు పక్కా భవనం నిర్మించాలని సోమవారం తహసీల్దార్ విద్యాసాగర్‌కు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బీసీ బాలికల హాస్టల్ గది పైకప్పు కూలిపోయిందన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనంలో హాస్టల్ నిర్వహించడం అంటే పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు. వెంటనే ప్రభుత్వం అన్ని వసతులతో పక్కా భవనం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మాడిశెట్టి ప్రతాప్, నియోకవర్గ అధ్యక్షుడు పాణ్యం సుబ్బరాయుడు, చైతన్య మహిళా సంఘం నాయకురాలు పద్మ, సృజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షురాలు లక్ష్మీదేవి, హరిత పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఉర్దూ విద్యార్థుల ప్రతిభ



ముస్కాన్



సమీర

ప్రొద్దుటూరు కల్చరల్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రమణారెడ్డి తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఏఎస్ ముస్కాన్ 1000కి 949, బైపీసీలో ఎస్.సమీర 947, సీఈసీలో ఎస్.సలోని 942, హెచ్ఈసీలో ఎస్.షాహినూర్ 863 మార్కులు సాధించారని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎంపీసీలో ఎస్.ఫౌజియా 470కి 423 మార్కులు, బైపీసీలో ఎస్.బాను 440కి 396 మార్కులు, హెచ్ఈసీలో ఎస్.మున్నా 500కు 443, సీఈసీలో బి.అప్సాన 471 మార్కులు సాధించినట్లు వివరించారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

రిమ్స్ మార్చురీలో మృతదేహం



రిమ్స్ మార్చురీలో పసుపుల ఏసు మృతదేహం

కడప అర్బన్ : కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మార్చురీలో పసుపుల ఏసు (53), రైల్వేకోడూరు, నరసరాంపేటకు చెందిన వ్యక్తిగా చికిత్స కోసం ఈ నెల 13వ తేదీ తెల్లవారుజామున వచ్చి, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అతనికి సంబంధించిన బంధువులు ఎవరైనా వుంటే తగిన ఆధారాలతో రావాలని ఆర్ఎంఓ డాక్టర్ వై.శ్రీనివాసులు తెలియజేశారు.

తగ్గుతున్న టమాటా ధర

కడప అగ్రికల్చర్ : టమాటా ధరలు తగ్గుముఖం పట్టాయి. ఐదు రోజుల కిందట కిలో రూ.35 ఉన్న టమోట ధర క్రమేపీ తగ్గుతూ కిలో రూ.30కు చేరింది. సోమవారం రైతు బజార్‌లో కిలో టమోట ధర రూ.20 పలికింది. వారం రోజుల్లో రూ.15 ధర తగ్గింది. ఇంకా ధర తగ్గే అవకాశం ఉన్నట్లుగా వ్యాపారులు తెలిపారు.

జగన్‌పై బాబు, పవన్ వ్యాఖ్యలు తగదు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: గాయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధపడుతుంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ హేళనగా మాట్లాడడం తగదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హితవుపలికారు. సీఎం ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఎమ్మెల్యే సోమవారం గోపవరం గ్రామ పంచాయతీలోని మల్లెలమ్మ గుడిలో 101 టెంకాయలు కొట్టి మొక్కుతీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌పై సానుభూతి వ్యక్తం చేయకుండా ఆయనే దాడి చేయించుకున్నారని అమానుషంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

బాబుతో పవన్‌కు ముప్పు

చంద్రబాబుతో పవన్ కల్యాణ్ ప్రాణానికి కూడా ముప్పు పొంచి ఉందని శివప్రసాదరెడ్డి తెలిపారు. పవన్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చంద్రబాబుకు పదవీవ్యామోహం తప్ప ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనే లేదని విమర్శించారు. అధికారం కోసం ఆయన ఎంతకైనా తెగిస్తారని ఆరోపించారు. ప్రజల ఆశీర్వాదంతోనే జగన్‌కు పెను ప్రమాదం తప్పిందన్నారు. మళ్లీ జగన్ సీఎం కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. సీఎంను భగవంతుడు చల్లగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, వైఎస్ ఎంపీపీ ఆసం దస్తగిరిరెడ్డి, కౌన్సిలర్‌లు భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, ఎంపీటీసీ ఓబయ్య యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండయ్య, గోపవరం సర్పంచ్ గద్ద మోషా, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, ఏపీ రజక సంఘం అధ్యక్షుడు పస్పీటి కాశయ్య, సుబ్బరాయుడు, తొగటవీరక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవిచంద్ర పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలను నిర్మిస్తాం

గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని ద్వారకా నగర్‌లో డ్రైనేజీ కాలువలను నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి సోమవారం సచివాలయ కన్వీనర్ వంగల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారకానగర్‌లో గతంలో సిమెంటు రోడ్లు నిర్మించామని, డ్రైనేజీ కాలువలను కూడా నిర్మిస్తానని, విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.దేవీప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండయ్య, రంగారెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లక్కిరెడ్డి పవన్ కుమార్‌రెడ్డి, వార్డు మెంబర్‌లు ఆదిరెడ్డి, కళవ, మాజీ కౌన్సిలర్ పాతకోట కృష్ణవేణి, సర్పంచ్ ప్రశాంతి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు కళావతి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ ఆసం దస్తగిరిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గోకుల మేరి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉంటాం

జగనన్నను మళ్లీ గెలిపించేందుకు కృషి చేస్తామని రాజీనామా చేసిన వలంటీర్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీతో పాటు ప్రొద్దుటూరు మండలం, రాజుపాళెం మండలంలోని గ్రామ, వార్డు సచివాలయాల వలంటీర్లు సంబంధిత అధికారులను కలసి సోమవారం రాజీనామా లేఖలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డిని వలంటీర్లు కలిశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తుందని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నకే సాధ్యం

రాజుపాళెం: సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తొండలదిన్నె గ్రామంలో సోమవారం ఎంపీటీసీ సభ్యురాలు గుద్దేటి సుభాషిణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, గ్రామ నాయకుడు గుద్దేటి రాజారాంరెడ్డి ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన తనయుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులకు పథకాలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, జెడ్పీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండారెడ్డి, రామచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, రవి, హనుమంతు, పెద్దన్న, నరసింహా, ఆయా గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే విజయానికి కృషి

సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేస్తామని వలంటీర్లు ప్రకటించారు. మండలంలోని ఏరువపాలెం గ్రామంలో 14 మంది వలంటీర్లు, వసుదేవపురంలో 5గురు వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. తమపై టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు.

వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీలోని 15వ వార్డుకు చెందిన 10 మంది వలంటీర్లు సోమవారం ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వీరంతా మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాకు రాజీనామా పత్రాలను అందిచారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఖాజీపేట: అప్పనపల్లె పంచాయితీ పరిధిలో 15 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

చాపాడు: మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామ సచివాలయ పరిధిలో 16 మంది గ్రామ వలంటీర్లు సోమవారం తమ విధులకు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బీకి అందజేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నామని తెలిపారు. అనంతరం రాజీనామా చేసిన వాలంటీర్లు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయన గెలిస్తేనే పథకాలు కొనసాగుతాయని తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



విన్యాసాలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బద్వేలు అర్బన్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని, అవగాహనతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని బద్వేలు ఇన్‌ఛార్జి ఫైర్ ఆఫీసర్ కె. వెంకటసుబ్బయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజలకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినపుడు భయాందోళనలకు గురికాకుండా ధైర్యంగా అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ఆయిల్ లీకేజీ మంటలను ఎలా అదుపు చేయాలి, బహుళ అంతస్తు భవనాల్లో ప్రమాదం సంభవిస్తే ప్రజలను ఎలా కాపాడాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు, ఎస్టీఐ బి.ఎస్. నాయక్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ చెంచిరెడ్డి, ఫైర్‌మెన్‌లు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

పోరుమామిళ్ల: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేసి, అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 101కు సమాచారం అందించాలని కోరారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ సూచించారు. పట్టణంలోని ఈశ్వరరెడ్డినగర్‌లో సోమవారం రాత్రి పోలీసు కళా జాగృతి బృందంతో కనువిప్పు నాటకాన్ని ప్రదర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని నాటకం, పాటల రూపంలో సందేశాన్ని ఇచ్చారు.

అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పార్టీల పేరు చెప్పుకొని పంతాలు, పట్టింపులకు పోరాదన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్ఐ మంజునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచి చేసిన సీఎం జగన్‌ను గెలిపించండి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట: కులం, మతం, పార్టీలకతీతంగా అందరికి మంచి చేసి ఆదరించిన సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలం చెమ్ముళ్లపల్లె పంచాయితీలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రూ 2.75 లక్షల కోట్లు ఐదు సంవత్సరాల్లో ప్రజలు అందించారని తెలిపారు. కష్టాల కాలంలో ఉన్న సంక్షేమ పథకాలను ఇవ్వడం ఆపలేదన్నారు. సీఎం జగన్ గ్రామ పాలన ప్రజల వద్దకు తీసుకు వచ్చారని అన్నారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, చెమ్ముళ్లపల్లె సర్పంచ్ బుజ్జి, మాజీ సర్పంచ్ గురురెడ్డి, మాజీ ఎంపీటీసీ బీచు రామసుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ కేసీ కెనాల్ ప్రాజక్టు కమిటీ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్యం రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మున్వీనర్, పత్తూరు ఎంపీటీసీ రాముడు, ఏటూరు మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను ఆదరించిన జగన్

మైదుకూరు: విశ్వబ్రాహ్మణులను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదరించారని రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు పట్టణంలో 22వ వార్డులో సోమవారం టీడీపీ నుంచి 30 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ పార్లమెంటరీ విశ్వబ్రాహ్మణ విభాగం ఆర్గనైజర్‌గా ఉన్న విశ్వనాథ ఆచారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన, పథకాలకు ఆకర్షితుడై వైఎస్సార్‌సీపీలో చేరడం హర్షనీయమన్నారు. విశ్వబ్రాహ్మణులకు సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. విశ్వబ్రాహ్మణులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నుంచి ఆదరణ ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన విశ్వనాథ ఆచారి మాట్లాడుతూ తాను టీడీపీ పార్లమెంటరీ విశ్వబ్రాహ్మణ విభాగం ఆర్గనైజర్‌గా ఉంటూ సుమారు నాలుగేళ్లుగా తన పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో తిరిగినట్లు పేర్కొన్నారు. టీడీపీలో కష్టపడి పార్టీకి సేవ చేసినా తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేందుకు, వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీగా, శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నేట్లపల్లె శివరాం ప్రకటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, కోఆప్షన్ ట్రాక్టర్ గౌస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, కార్యదర్శి ముజాఫర్, ఖాదర్, రామదాసు, కూశెట్టి రాయుడు, నరసింహులు, జమాల్, వీరభద్రుడు, గౌస్, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కాపునాడు నాయకుల ప్రచారం

మైదుకూరులో సోమవారం రాయల్ కాపునాడు నాయకులు వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైదుకూరు పట్టణం, మండలంలో పలువురు బలిజ సంఘం నాయకులను, కార్యకర్తలను కలిసి వైఎస్సార్‌సీపీ విజయానికి పాటుపడాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, గోశెట్టి లక్ష్మయ్య, కూశెట్టి రాయుడు, కేపీ లింగన్న, చిన్న వీరభద్రుడు, బండి నాగేంద్రబాబు, బండి నాగేంద్రప్రసాద్, భూమిరెడ్డి శ్రీనివాసులు, తోట శ్రీనివాసులు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ప్రచార కార్యక్రమంలో రాయల్ కాపునాడు అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, గండి క్షేత్రం పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, కుప్పాల శ్రీరామసుబ్బయ్య, బత్తెన శేఖర్, ఆలమూరి పెద్ద వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

బ్రహ్మంగారిమఠం: అర్హులకు సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డి.నేలటూరులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రతి నిరుపేదకు సంక్షేమం ద్వారా ప్రతి ఇంటికి లబ్ది పొందడం జరిగిందన్నారు. ఇందులో డి.నేలటూరు పంచాయతీకి వివిధరకాల సంక్షేమంకింద రూ 14.45కోట్లు నిధులు బ్యాంక్‌లద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న చేపట్టిన పథకాలు ప్రజల మనస్సులో నిలిచి పోతాయన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు మదీనా దస్తగిరి, చాపాడు ఎంపీపీ లక్షుమయ్య ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణ్యం శంకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

చాపాడు: త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కుమారుడు నాగిరెడ్డి కోరారు. మండలంలోని చెండ్లూరు, భవానీనగర్, అన్నవరం ఎస్సీ కాలనీల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాగిరెడ్డి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ఎమ్మెల్యేగా రఘురామిరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, అన్నవరం ప్రసాద్‌రెడ్డి, జయరామిరెడ్డి, ఎంపీటీసీ సీమోన్, సర్పంచ్‌లు పీరయ్య, మునీంద్ర, కిషోర్‌కుమార్‌రెడ్డి, నాయకులు మడూరు వినయ్‌రెడ్డి, నరసింహారెడ్డి, సీలా నందరెడ్డి, నక్కలదిన్నె మహేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, రాజోలి మహేశ్వర్ రెడ్డి, గంగులయ్య, పల్లవోలు రమణయ్య, ప్రసాద్, సాగర్, ఓబుళరెడ్డి, ఎల్లారెడ్డి, రామాంజనేయులు రెడ్డి, శివ, రామచంద్రారెడ్డి, ఉదయ్‌రెడ్డి, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

అహోపా సేవలు స్ఫూర్తిదాయకం

కడప కల్చరల్: అహోపా మహిళా విభాగ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అహోపా కడప యూనిట్ ప్రెసిడెంట్ ఆకుల సత్యప్రసాద్, కృష్ణం శివప్రసాద్ తెలిపారు. అహోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో కడప నగరంలోని అంధ విద్యార్థులకు పరుపులు, బెడ్‌షీట్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రముఖులు మునగా సతీష్, మునగా మధులత సహకారంతో పేద వర్గాల అవసరాలు తీరుతున్నాయన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని వారు సూచించారు. అహోపా మహిళా విభాగ్ ప్రెసిడెంట్ నాగ పుష్పాంజలి, సెక్రటరి దళ వెంకట సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన బద్వేలుకు స్వర్ణయుగం

ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



ప్రచారంలో ఇస్త్రీ చేస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



వృద్ధురాలిని ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన బద్వేలు నియోజకవర్గానికి స్వర్ణయుగమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మార్కాపురంలో ఎన్నికల ప్రచారంలో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న 5 సంవత్సరాల పాలనలో బద్వేలు నియోజకవర్గాన్ని రూ. 1422 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. నాడు–నేడు పథకం ద్వారా రూ. 47 కోట్లతో పాఠశాలల ఆధునీకరించామన్నారు. పోరుమామిళ్లలో 50 పడకల ఆసుపత్రి రూ. 20 కోట్లతో నిర్మించామని, బద్వేలులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపొందితే బద్వేలు నియోజకవర్గం మరింత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను భారీ మెజార్టీలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ జనార్దనరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, నాయకులు రవిచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, జేకే, చిన్న గురప్ప పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్: పేదల అభ్యున్నతే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోని వల్లెరవారిపల్లెలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, చెన్నకృష్ణారెడ్డి, చెన్నయ్య, సాంబశివారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి, పల్లెంసుబ్బారెడ్డి, రాజారెడ్డి, బెల్లంసుబ్బారెడ్డి, చెంచయ్య, రజనీకాంత్, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సుధ మానవత్వం చాటుకున్నారు. ఆదివారం 31వ వార్డులోని గుప్తానగర్‌లో పర్యటించారు. 10 రోజులుగా గుప్తానగర్ సమీపంలో దానమయ్య అనే వృద్ధుడు నిస్సహాయస్థితిలో ఉన్నాడు. వృద్ధుడిని చూసి ఆమె చలించిపోయారు. వెంటనే కాశినాయన మండలంలోని ఓబుళాపురం సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి సమాచారం అందించారు. స్పందించిన రామకృష్ణారెడ్డి సోమవారం వృద్ధుడిని ఆశ్రమానికి తరలించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు నాయకులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

నాయీబ్రాహ్మణులకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి నాయీబ్రాహ్మణులంతా అండగా నిలవాలని టీటీడీ బోర్డు చైర్మన్ సిద్దవటం యానాదయ్య పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో జీఓ నంబర్ 50 ద్వారా నాయీబ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తిరుమలతో పాటు అన్ని ఆలయాల్లోని పాలక మండలిలో నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం నియోజకవర్గ కన్వీనర్ పసుపులప్రసాద్, 18వ వార్డు ఇన్‌చార్జి రజనీకాంత్, నాయకులు గురుప్రసాద్, శివశంకర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మేలు చేసిన వారికి రుణపడి ఉంటాం

తమకు మేలు చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి రుణపడి ఉంటామని మాస్క్ కమిటీ అధ్యక్షులు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లింలకు గోవిందరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఆయనకు రుణపడి ఉండాలని చెప్పిన మాటలకు టీడీపీకి చెందిన పలువురు మైనార్టీ నాయకులు రాద్ధాంతం చేయడం సరైంది కాదన్నారు. గడిచిన 20 ఏళ్ళలో ఏ ఒక్క నాయకుడు ముస్లింల సంక్షేమానికి కృషి చేయలేదని విమర్శించారు.

అండగా ఉంటాం

ముస్లింలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ భరోసా ఇచ్చారు. సమావేశంలో మాస్క్ కమిటీ కార్యదర్శులు మౌలాలి, గౌస్‌బాషా, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షఫి, కో ఆప్షన్ మెంబర్ ముంతాజ్, మైనార్టీ నాయకులు ఇంతియాజ్, ఉమర్, నాసర్, నూరుల్లా, షంషీర్, గౌస్‌పీర్, సర్దార్, యజాజ్, మన్సూర్, ఖాదర్‌బాష, మస్తాన్, హుస్సేన్‌బాష, హైదర్‌బాష, ఖాదర్‌బాష, గౌస్‌బాషా పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

అట్లూరు: మండల పరిధిలోని తంబళ్లగొంది పంచాయతీ పరిధిలోని తంబళ్లగొంది, యర్రబల్లి ఎస్సీకాలనీ, యర్రబల్లి గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డీఎల్‌డీఏ చైర్మన్ రొండామాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా బాలమునిరెడ్డి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ మన్నెం మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లుసుబ్బారెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దవటం పెంచల్‌రెడ్డి, మల్లారెడ్డి, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, రమణయ్య, గంగయ్య, సుబ్బరాయుడు, రమణయ్య పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

కాశినాయన: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను ఆదరించి జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వరికుంట్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.గురివిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, దుగ్గిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జయరామిరెడ్డి, పెద్దరామయ్య, ప్రతాప్, బి.జయరామిరెడ్డి, రామయ్య, ఓబయ్యపాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

గోపవరం: ఈ ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని ప్రాజెక్టుకాలనీ-1, 2, రాజుపేట, దిన్నెమీదపల్లె, బేతాయపల్లెలలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారని కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, మల్లెంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, పార్టీ నాయకులు శ్రీరాములు, నరసింహారెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, కె.రమణారెడ్డి, వెంకటేష్, తిరుపాల్, చెంచిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ మిలాప్

కడప కల్చరల్ : రంజాన్ సందేశం, ఆచార వ్యవహారాల్లో ప్రజోపయోగం, తదితర అంశాలపై ముస్లిమేతరులకు అవగాహన కల్పించేందుకు కడప నగరం అల్మాస్‌పేట వద్ద గల మదరస జామిత్ అస్సలీహాత్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ యొక్క ఫౌండర్, డైరెక్టర్ హజరత్ ఇషాక్ అలీ మాట్లాడుతూ రంజాన్ రోజాలను ప్రతి ముస్లింకు విధిగా ఇస్లాం నిర్ణయించిందని తెలిపారు. పేద, ధనిక తేడాలు లేకుండా ప్రతి ముస్లిం దీన్ని తప్పక పాటిస్తారని తెలిపారు. దీంతో ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రసన్నతను పొందగలరనే విశ్వాసం ఉందన్నారు. రోజాలు కేవలం సృష్టికర్త అభిమానాన్ని పొందేందుకు మాత్రమేనని, ఈ కార్యాలను అల్లాహ్ తప్పక గమనిస్తారని తెలిపారు.